RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు


www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 116 పేజీలు - 08 మంగళవారం 24 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక



## 5 రోజుల పాటు దాడులు నిలిపివేస్తున్నాం

- ట్రంప్ కీలక ప్రకటన

**తొలి అక్షరం/వాషింగ్టన్ మార్చి 23:** మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తీవ్రమవుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, మౌలిక వసతులపై 5 రోజుల పాటు దాడులు నిలిపివేయాలని తాను ఆదేశాలు జారీచేసినట్టు తన ట్రూత్

మిగతా2లో...

# హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

- మూసీ ప్రక్షాళనతోనే కాలుష్య నివారణ సాధ్యం
- నగరంలోని పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలింపు
- రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరణ
- ఎలివేటెడ్ కారిడార్లతో అద్భుత నగరంగా హైదరాబాద్
- గుడ్ గవర్నెన్స్ కాదు... మాది స్మార్ట్ గవర్నెన్స్
- శాసనమండలిలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 23:** ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు

మిగతా2లో...



## 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉంది: ప్రధాని మోదీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ మార్చి 23:** పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితిపై ఇవాళ ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడారు. దౌత్యం, చర్చల ద్వారానే సమస్యను

మిగతా2లో...

## తమిళనాడు బిజెపి సీట్ల షేరింగ్

- 27 స్థానాల్లో బీజేపీ పోటీ


2లో

## సుదీర్ఘకాలంగా ప్రజాసేవలో మోడీ

అభినందనలు తెలుపుతు ఎక్స్‌లో పవన్ పోస్ట్


2లో

## బియ్యం ఎగుమతలపై అసెంబ్లీలో మాటల యుద్ధం

- అక్రమాలు జరిగాయన్న హరీష్ రావు
- హౌజ్ కమిటీ వేయాలని డిమాండ్
- హరీష్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన మంత్రి ఉత్తమ్



**తొలి అక్షరం/హైదరాబాద్,23 :** బియ్యం రవాణాపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అస త్యాలు చెప్పారని

మిగతా2లో...

## సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు

- పెండింగ్ బిల్లులు కూడా త్వరలోనే చెల్లిస్తాం
- బిఆర్ఎస్ వదిలిన మూడు డిఎలు కూడా చెల్లిస్తాం
- బకాయిలు చెల్లించలేక పదవీ విరమణ పెంచారు
- ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


2లో

## విద్యుత్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

- ఆరోగ్యశ్రీని రూ.5 నుంచి రూ.10 లక్షలకు పెంచాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 23 :** విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని పేర్కొన్నారు. సీపెక్ సర్వే ప్రకారం రూ. 5 లక్షల బీమా ఆయా కుటుంబాలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం వీధిన పడొద్దనే భావనతో కుటుంబ బీమా తీసుకొచ్చామని అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకే అసెంబ్లీ సమావేశాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. విద్యుత్, సింగరేణి కార్మికులకు రూ. కోటి పైన ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు భారీ ఆర్థిక సాయాన్ని తెలంగాణ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అందజేశారు. ఉద్యోగుల భద్రతకు, వారి కుటుంబాల భరోసాకు ప్రభుత్వం కట్టుబడి

మిగతా2లో...



## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

- క్యూనెట్ సంస్థ వ్యవహారాలపై సిపి సజ్జన్నార్

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 23:** క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం చేస్తోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మోసాలు చేస్తున్న క్యూనెట్ సంస్థపై దాడులు చేసి 32 మంది నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సోమవారం క్యూనెట్ కేసుకు సంబంధించి బషీర్‌బాగ్ సీసీఎస్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. 1998 నుంచి క్యూనెట్ నిర్వాహకులు వివిధ రకాల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. ప్రొడక్ట్ ముందు చూపెడుతూ వెనకాల మోసం చేసి డబ్బులు దండుకోవడమే క్యూనెట్ సంస్థ నిర్వాహకుల టార్గెట్ అని చెప్పుకొచ్చారు.

మిగతా2లో...

## ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

- రైతుబంధును 15 వేలు అని,12వేలకు కుదింపు
- బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయరా?
- బడ్జెట్‌పై చర్చలె బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 23 :** గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని అన్నారు. మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలని అడిగిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని అన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు శాసనసభలో మాట్లాడారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. ' మొదటి బ్జడెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15వేలు చొప్పున రైతు భరోసా ఇవ్వాలి. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపో వడం సిగ్గుచేటు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారు. రెండు బడ్జెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైంది. రైతు కూలీలకు

మిగతా2లో...

# హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు.

ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదాయ మార్గాలు మెరుగుపడటంతో ప్రతి కుటుంబంలో కార్లు పెరిగాయి. ట్రాఫిక్ రద్దీ వల్లే మెట్రో, ఎంఎంటీఎస్ విస్తరించుకున్నాం. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ బాగా పెరిగింది. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఓఆర్‌ఆర్ బయటకు తరలిస్తాం. రోడ్లను అండర్‌పాస్‌లు, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్లుగా విభజించాం. ఎక్కడా ట్రాఫిక్ ఆగకూడదనేదే మా లక్ష్యం. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ముందుకు రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల నేపథ్యంలో రూ.15వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకున్నాం. ఈ ప్రాజెక్టును మరో 76 కి.మీ విస్తరిస్తాం. విస్తరణకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. నగర శివార్ల నుంచి వచ్చే ఉద్యోగుల సంఖ్య బాగా పెరిగింది. శామీర్‌పేట, మేడ్చల్ వైపు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తాం. దీనికోసం కేంద్ర సంస్థలతో మాట్లాడి భూమి తీసుకుంటున్నాం. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో రోడ్ల విస్తరణకు ఇబ్బందులు ఉన్నాయి.

సిగ్నల్ వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగిస్తున్నాం. చిరువ్యాపారులకు ఇతర చోట్ల స్థలాలు కేటాయిస్తాం. కొన్నిచోట్ల మల్టీ లెవల్ కారు పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ముందు జాగ్రత్త తీసుకోకుంటే దిల్లీ వలే కాలుష్యం పెరిగిపోతుంది. ఓఆర్‌ఆర్ లోపల పలుచోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నాం. దూరం తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నాం. సిటీ మధ్య నుంచి అన్ని ప్రాంతాలకూ ఇవి వస్తాయి. దీంతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుంది. డ్రైనేజీ వ్యవస్థను మారిస్తే మూసీ సుందరీకరణ త్వరగా పూర్తవుతుంది. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో ఇండస్ట్రియల్ సెక్టార్, రేర్‌లో అగ్రికల్చరల్ సెక్టార్ రానుంది. గుజరాత్ అభివృద్ధిలో భాజపాకు కాంగ్రెస్ పూర్తి సహకారం అందించింది. అన్ని పార్టీల నేతలూ ఒక్కటై నగర అభివృద్ధికి కలిసి రావాలని కోరారు.

## 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉంది: ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించుకోవాలన్నారు. దౌత్యపరమైన అంశంలో భారత్ స్పష్టంగా ఉందని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత్ ప్రయత్నిస్తోందన్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు దాడులు చేస్తున్న నేపథ్యంలో పశ్చిమాసియా పరిస్థితులు ఆందోళనకరంగా మారిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలసంధిని మూసివేయడంతో చమురు సమస్యలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తన ప్రసంగంలో పలు అంశాలను ప్రస్తావించారు. ఈ యుద్ధం నుంచి ఉద్భవించే పరిస్థితులు చాన్నాళ్లు ప్రభావం చూపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆ పరిస్థితులను ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉండాలని, ఐక్యంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని కొందరు అడ్వాంటేజ్ తీసుకునే అవకాశాలు ఉన్నాయని, అందుకే శాంతి భద్రతలను సరైన రీతిలో మానిటర్ చేయాలన్నారు.సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని అన్నారు. గత దశాబ్ధం కాలం నుంచి ఇలాంటి సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రియార్టీ ఇచ్చామని, దీనిలో భాగంగా ముడి చమురును స్టోరేజీని పెంచామన్నారు. భారత్ వద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉందని ప్రధాని వెల్లడించారు. దీంట్లో ఎంబీబీఎస్ చదువుతున్న 700 మంది విద్యార్థులు ఉన్నారు. పశ్చిమాసియా ప్రభావాన్ని తగ్గించేందుకు స్వల్ప కాలిక, మధ్యశ్రేణి, దీర్ఘకాలిక వ్యూహాలను అను సరిస్తున్నట్లు చెప్పారు.యుద్ధం జరుగుతున్న పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభం పట్ల భారత పార్లమెంట్ ఒకే స్వరాన్ని వినిపించాలన్నారు. ఆ సంక్షోభం మొదలై మూడు వారాలు దాటిందని, ప్రతి ఒక్కరికీ అది ప్రభావం చూపుతోందని, యుద్ధం జరుగుతున్న దేశాలతో భారత్‌కు కీలకమైన వ్యాపార లావాదేవీలు ఉన్నట్లు ఆయన చెప్పారు. భారత్ వద్ద 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోలియం రిజర్వ్‌లు ఉన్నాయని, ఇథనాల్ బ్లెండింగ్ వల్ల .. గతంతో పోలిస్తే భారత్ సుమారు 4.5 కోట్ల బ్యారళ్ల ఇంధనాన్ని తక్కువ దిగుమతి చేసుకుంటోందని ప్రధాని తెలిపారు.

# ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బ్జడెట్‌లలో పెట్టారు. ఒక్కసారి కూడా ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారు. ఈసారి ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. బ్జడెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోపాలను ఆయన ఎండగొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చామని మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మూడు సీజన్‌లలో రైతు భరోసాను ఎగ్గొంటిందని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు ఎన్నికల అజెండాలో కూడా పెట్టారని హరీష్‌రావు గుర్తుచేశారు. తొలి బ్జడెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత దాన్ని రూ.12 వేలకు తగ్గించారని మండిపడ్డారు. మా ప్రభుత్వాన్ని మూడో పంటకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఒక ఒక పంటకే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏటా ఒక సీజన్‌కే రైతు భరోసా ఇస్తూ..

రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లుగా ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని విమర్శించారు. రెండు బ్జడెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని కూడా రెండు బడ్జెట్‌ల లో పెట్టారని, కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని చెప్పారు.జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారని, ఈసారి బ్జడెట్‌లో ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం ఎక్సైజ్ ఆదాయాన్ని వచ్చే ఏడాదికల్లా రూ.12 వేల కోట్లు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రస్తుతం 34 వేల కోట్లుగా ఉన్న ఎక్సైజ్ ఆదాయాన్ని రూ.46 వేల కోట్లకు ఎట్లా పెంచుతారని, ఊరూరుకు బార్లు ఓపెన్ చేస్తారా..? అని నిలదీశారు. దాంతో ఎక్సైజ్ మంత్రి జూపల్లి కలుగజేసుకుని కాంగ్రెస్ హయాంలో రూ.12 వేల కోట్లుగా ఎక్సైజ్ ఆదాయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.36 వేల కోట్లు పెంచిందని అన్నారు. జూపల్లి కలుగజేసుకోవడంపై హరీష్‌రావు అసహనం వ్యక్తంచేశారు. తన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కగారు సమాధానం చెప్పాలని అన్నారు. తాను బ్జడెట్‌పై ప్రశ్నలు అడుగుతున్నానని, ఎక్సైజ్ శాఖకు సంబంధించిన స్జబెక్టుపై కాదని చెప్పారు. తలసాని జోక్యం చేసుకుని ప్రభుత్వ తీరును విమర్శించారు.

## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు. క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించామని తెలిపారు. సిద్దిపేటలో హరికృష్ణ అనే బాధితుడు రూ.5 లక్షలు మోసపోయారని అన్నారు. హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యూనెట్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారించామని చెప్పుకొచ్చారు. క్యూనెట్ సంస్థ చెప్పేది ఒక్కటని, చేసేది ఇంకొకటంటూ బాధితుడు సూసైడ్ నోట్ రాసి చనిపోయారని అన్నారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దించుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. క్యూనెట్ సంస్థలో చేరే వ్యక్తులకు ముందు ఇష్టపూర్వకంగా చేరుతున్నామని బాండ్ పేపర్లపై రాయించు కొన్న తర్వాతే ఈ సంస్థలోకి తీసుకుంటారని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను టా÷-గ్గ్÷ట్ చేస్తూ వాళ్లకు ప్రొడక్ట్ చూపెట్టి సైడ్ ఇన్‌కమ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారన్నారు. ఉద్యోగస్థులు పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేకపోతే వాళ్లే ప్రైవేట్ ÷నాన్స్ ద్వారా ఇప్పించి అధికంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. నెలరోజులుగా క్యూనెట్ సంస్థపై దర్యాప్తు చేసి పూర్తి స్థాయిలో ఆధారాలను సేకరించి అరెస్ట్ చేశామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 32 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. 32 మందిలో 11 మంది మహిళలు ఉన్నారని ప్రస్తావించారు. చాలామంది ఇండియన్ డైరెక్ట్ సె÷-లర్స్‌గా ఏర్పడి బిజినెస్ చేస్తున్నారని అన్నారు. డైరెక్ట్ ప్రోడక్ట్ సెల్లింగ్ పేరుతో మనీ స్కాంలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## బియ్యం ఎగుమతలపై అసెంబ్లీలో మాటల యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ కేసులున్న ప్రేమ్‌చంద్ గార్గ్‌ను సలహాదారుగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. ఆయన ఇప్పుడు ఎక్కడ ఉన్నారో ప్రభుత్వం చెప్పాలని హరీశ్ ప్రశ్నించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. 'బియ్యం ఎగుమతి కోసం టెండర్లు పిలిచారా?నాఫెడ్‌కు అనుమతి ఇవ్వకుండా నామినేషన్ పద్ధతిలో ప్రైవేట్ సంస్థకు ఎందుకిచ్చారో చెప్పాలి. కాకినాడ పోర్టులో 7,500 టన్నుల బియ్యం ఉన్నది నిజమా.. కాదా?ఆ పోర్టులో గిడ్డంగి, నిర్వహణ ఛార్జీలు చెల్లిస్తున్నారా?లేదా?బియ్యం రవాణాలో కుంభకోణం జరిగింది. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. ఈ అంశంపై హౌస్ కమిటీ వేసి నన్ను కూడా సభ్యుడిగా ఉంచాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బియ్యం ఎగుమతులపై తెలంగాణ అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం సాగింది. ఫిలిప్పైన్ తో కు బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపించారు. ఫిలిప్పిన్స్ తో ఒప్పందం కోసం గార్గ్ ను అడ్వైజర్ గా పెట్టుకున్నారని.. గార్గ్ అనే వ్యక్తి ఈడీ ,సీబీఐ కేసులు ఎదుర్కొంటున్నాడని ఆరోపించారు. బియ్యం ఎగుమతుల కోసం ఎంఓయూ కుదుర్చుకున్నారా? అని ప్రశ్నించారు. కాకినాడ పోర్టులో 7 వేల 500 మెట్రిక్ టన్నుల బియ్యం .. ఏడాదిగా ముక్కిపోయాయని విమర్శించారు. బియ్యం ఎగుమతితో సివిల్ సప్లైస్ శాఖకు కోట్ల నష్టం జరిగిందని ఆరోపించారు.

## 5 రోజుల పాటు దాడులు నిలిపివేస్తున్నాం..

(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రెండ్రోజులుగా వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, చర్చలు సజావుగా, నిర్మాణాత్మకంగా ఉన్నాయని చెప్పారు. ఇరాన్ – అమెరికా, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నాలుగో వారంలోకి చేరుకోగా, తొలిసారి ట్రంప్ ప్రకటనతో ఉద్రిక్తతలు తగ్గేందుకు అవకాశాలున్నాయనే సంకేతాలు వెలువడుతున్నాయి.దీనికి ముందు, చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా తెరవాలని ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం ఇచ్చారు. లేదంటే ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఆ గడువు ముగుస్తుండటంతో ట్రంప్ తాజాగా ఐదు రోజుల పాటు దాడులకు బ్రేక్ వేస్తున్నట్టు ప్రకటించారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతాయని, వాటి ఫలితంపై ఆధారపడి భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. కాగా, ఏవైనా షరతులకు అంగీకరించడం కానీ లాంఛనంగా చర్చలు ప్రారంభం కావడంపై కానీ ఇంకా టెహ్రాన్ స్పందించలేదు.

# సుదీర్ఘకాలంగా ప్రజాసేవలో మోడీ

**తొలి అక్షరం/అమరావతి,మార్చి 23:**ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. ప్రధాని మోడీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ అధిపతిగా నిరవధికంగా 8,931 రోజుల సేవ పూర్తి చేసిన సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన నరేంద్ర మోడీ రాజకీయ ప్రయాణం, భారత ప్రధానిగా కొనసాగుతూ దేశానికి విశేష సేవలు అందించిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పదవిలో గడిపిన కాలం మాత్రమే కాకుండా, అచంచల సంకల్పం, అలసటలేని కృషి, దేశ సేవకు అంకితమైన జీవితం మోడీని ప్రత్యేక నాయకుడిగా నిలబెట్టాయని ఆయన అభిప్రాయపడ్డారు పవన్ కల్యాణ్.. 'గ్రాస్ రూట్ స్థాయి నుంచి గ్లోబల్ స్థాయికి దేశాన్ని నడిపిస్తూ 'నేషన్ ఫస్ట్' సిద్ధాంతంతో పాలనకు కొత్త నిర్వచనం ఇచ్చారు' అని పవన్ కల్యాణ్ అన్నారు. రెండు దశాబ్దాలకు పైగా క్రమశిక్షణ, త్యాగం, అపార కృషితో కొనసాగుతున్న నాయకత్వం దేశ అభివృద్ధికి దోహదపడిందని తెలిపారు. మౌలిక వసతులు, పేదల సాధికారత, డిజిటల్ మార్పులు వంటి రంగాల్లో ప్రధాని మోడీ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్టను పెంచడంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ పాత్ర కీలకమని పేర్కొన్నారు పవన్ కల్యాణ్? ఈ మైలురాయి నిజమైన నాయకత్వం స్థిరత్వం, నిబద్ధత, స్వార్థరహిత సేవపై ఆధారపడుతుందని గుర్తుచేస్తుందని అన్నారు. ఇక, ప్రధాని మోడీకి మరింత ఆరోగ్యం, శక్తి కలగాలని, దేశసేవలో ఇంకా ఎన్నో సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షిస్తూ జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు..

# తమిళనాడు బిజెపి సీట్ల షేరింగ్


**తొలి అక్షరం/చెన్నై,మార్చి 23:**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకాలను నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ సోమవారం పూర్తి చేసింది. ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె పళనిస్వామి, బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జి, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో సీట్ల పంపకాలు ఖరారయ్యాయి. చెన్నైలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాల యంలో జరిగిన సమావేశంలో బీజేపీ తమిళనాడు విభాగం చీఫ్ నయనార్ నాగేంద్రన్, పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్, అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకర్ కూడా పాల్గొన్నారు. సీట్ల పంపకాల ఒప్పందం ప్రకారం.. రాష్ట్రంలోని మొత్తం 234 స్థానాలకు 27 స్థానాల్లో బీజేపీ పోటీ చేయనుంది. 2021లో బీజేపీకి కేటాయించిన సీట్ల కంటే 7 సీట్లు ఎక్కువగా ఈసారి కేటాయించారు. పీఎంకేకు 18, ఏఎంఎంకేకు 11 సీట్లు కేటాయించారు. అన్నాడీఎంకేకు సింహభాగం సీట్లు లభించాయి. 170కి పైగా సీట్లలో అన్నాడీఎంకే పోటీ చేయనుంది.సీట్ల పంపకాలపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, తామంతా ఒక కుటుంబమని, కలిసికట్టుగా విజయం కోసం పోరాతామని చెప్పారు. 27 సీట్లతో తాము సంతృప్తిగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర సంస్కృతిని స్టాలిన్, ఉదయనిధి అవమానించారని, ప్రజలు కూడా విసుగెత్తిపోయారని, ఈ ఎన్నికలను తాము స్వీప్ చేస్తామని చెప్పారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# విద్యుత్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఉందనే సంకేతాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటి చెప్పామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్, సింగరేణి కార్మికుల కోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక ప్రమాద బీమా పథకం కింద భారీ మొత్తాన్ని అందజేశారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ మరణించిన ఇద్దరు విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఓర్సు సురేశ్ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఉద్యోగి. ముక్తార్ బేగ్ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఉద్యోగి. వీరి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. కోటి చొప్పున బీమా చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు

# సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 23:** ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నాం అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్ఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించిందని అసెంబ్లీలో చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడిందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయని వివరించారు.మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని భట్టి అన్నారు. తాము ప్రతి సమస్యనూ మానవీయ కోణంలోనే చూస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన మూడు డీఏ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. అవన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలను గత ప్రభుత్వం చెల్లించలేదు. రిటైర్‌మెంట్ ప్రయోజనాలు చెల్లించలేకే పదవీ విరమణ వయసు పెంచారు. దీంతో మా ప్రభుత్వంపై అదనపు భారం పడింది. గత ప్రభుత్వం రూ.40,154 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టింది. ఉద్యోగులకు కూడా రూ.4,571 కోట్లు బకాయిలు పెట్టింది. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తాం. మానవీయ కోణం ఉంది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య కార్డులు ఇస్తున్నాం అని చెప్పారు.

# సీతారాముల కల్యాణ మహోత్సవం

● ఏర్పాట్ల కొరకు సమావేశంనికీ హాజరైన సర్పంచ్

పెండ్యాల హరిప్రసాద్, చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 23:** వరంగల్ జిల్లా నెక్కొండ స్థానిక బొడ్రాయి అంజనేయ స్వామి దేవస్థానం లో దేవస్థానకమిటీ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ నెల 27వ, తేదీన జరగబోయే శ్రీ సీత రాముల కల్యాణ మహోత్సవ ఏర్పాట్ల కొరకు ప్రత్యేక సమావేశం జరిగింది. సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ రిటర్డు కరెంట్ ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి, ఆలయ ధర్మ కర్తమండలి సభ్యులు సోమ సత్తి రెడ్డి,దేవానబోయిన వీరాస్వామి,కక్కెర్ల శ్రీనివాస్,కొళాకానూరి శంకర్ వార్డ్ సభ్యులు ముద్రబోయిన శ్రీకాంత్,దేవానబోయిన విజేందర్,ఆలయ అర్చకులు బూర్గుపల్లి రజిని శాస్త్రి, లైశెట్టి వినయ్ తోకల కుమార్ బాల్నే ప్రశాంత్, బెజ్జంకి శ్రీనివాస్ చారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట కోర్ట్ కాంప్లెక్స్

- బార్ కౌన్సిల్ సభ్యునికి సన్మానం
- బార్ అసోసియేషన్ సభ్యులు కొమ్ము రమేష్ యాదవ్.





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 23:** వరంగల్ జిల్లాలో ఎక్కడ మండల కేంద్రం నుండి తెలంగాణా బార్ కౌన్సిల్ ఎలక్షన్ లో విజయం సాధించి, మొదటి సారి గా నర్సంపేట కోర్ట్ కి వచ్చిన ముద్దసాని సహోధర్ రెడ్డికి స్వాగతం పలికి సన్మానించిన నర్సం పేట బార్ అసోసియేషన్ సభ్యులు ఎండి నబి, కొమ్ము రమేష్ యాదవ్ అసోసియేషన్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన సర్పంచ్ రమేష్ రాథోడ్





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరపల్లి గ్రామం లో పొన్నాల రవి, ఇంటి నుంచి పొన్నాల కుమారస్వామి ఇంటి వరకు నూతనంగా సీసీ రోడ్డును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రాజు మౌనిక,ఉప్పస్వామి పార్టీ సీనియర్ నాయకులు జనగాం వెంకటేశ్వర్లు,ఎండి సర్వర్ మల్లారెడ్డి, రాజు, పొన్నాల స్వామి యాకయ్య,ముస్కు రామన్న,కృష్ణ నాగరాజు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.. సర్పంచ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు మంజూరు కి సహకరించిన పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డికి మరియు ఎమ్మెల్యే మాధవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# తొర్రూర్‌లో ఘనంగా ప్రపంచ ఆప్టోమెట్రీ దినోత్సవ వేడుకలు

● కంటి చూపు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించిన ఆప్టోమెట్రిస్ట్‌లు

● కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న సంఘం సభ్యులు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 23:** ప్రపంచ ఆప్టోమెట్రీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం తొర్రూరు పట్టణంలో ఆప్టోమెట్రిస్ట్‌ల సంఘం ఆధ్వర్యంలో వేడుకలు మిన్నంటాయి. సంఘం జిల్లా అధ్యక్షుడు వాంకుడోతు భాస్కర్ నేతృత్వంలో స్థానిక ఆప్టోమెట్రిస్ట్‌లు అందరూ కలిసి కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ.. మనిషి శరీరంలో అత్యంత కీలకమైన జ్ఞానేంద్రియం కన్ను అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో సెల్‌ఫోన్లు, కంప్యూటర్ల వాడకం పెరగడం వల్ల చిన్న వయసులోనే కంటి సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ కనీసం ఏడాదికి ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా దృష్టి లోపాలను ప్రారంభ దశలోనే నివారించవచ్చని ఆయన సూచించారు.వైద్య సేవల్లో ఆప్టోమెట్రిస్ట్‌ల పాత్ర ఎంతో కీలకమని, నాణ్యమైన కంటి వైద్యం అందించడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్టోమెట్రిస్ట్‌లు ఎనగందుల సంతోష్, పులిగుజ్జ మహేష్, అంజయ్య, నవీన్, వెంకన్న, అజయ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్‌కు గటిక అజయ్ కుమార్ వినతి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి సికింద్రాబాద్ లోని సౌత్ సెంట్రల్ డివిజన్ రైల్వే డిప్యూటీ మేనేజర్ కిరణ్ కుమార్ కి నెక్కొండ మండలం లోని గేటుపల్లి దగ్గర ప్రస్తుతం ఉన్న గెట్ ప్రాంతంలో అండర్ బ్రిడ్జ్ పనులు నడుస్తున్న సందర్భంగా గేటుపల్లి, గొల్లపల్లి, చంద్రుగొండ రైతులు పొలాల వద్దకు,చెరువులు, బావుల వద్దకు వెళ్ళుటకు మార్గం లేనందున రైతులు ఇబ్బందులకు గురివుతున్న కారణంగా నూతన మార్గం ఏర్పాటు చేయాలనీ తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం నెక్కొండ మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగాపాణి, గొల్లపల్లి సర్పంచ్ మైల కుమారస్వామి,ఉప సర్పంచ్ కత్తుల సదానందం, మూడు అఖిల్, భూక్యా జవహర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# లచ్చ నాయక్ చిత్రపటానికి మంత్రి సీతక్క, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్, గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ నివాళి

● హుస్సేన్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన సీతక్క, ఉమా మురళీ నాయక్.. ● లచ్చ నాయక్ మృతి పట్ల జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధుల సంతాపం..



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 23:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ పితృవియోగం పట్ల జిల్లా వ్యాప్తంగా తీవ్ర సంతాపం వ్యక్తమవుతోంది. ఆయన తండ్రి జాటోత్ లచ్చ నాయక్ ఇటీవల కన్నుమూయడంతో గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో సోమవారం మచ్చర్లకు చేరుకున్న రాష్ట్ర మంత్రి సీతక్క, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్ లచ్చ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.హుస్సేన్ నాయక్ కుటుంబ సభ్యులను మంత్రి సీతక్క, ఉమా మురళీ నాయక్ పరామర్శించి వారిని ఓదార్చారు. తండ్రిని కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఈ క్లిష్ట సమయంలో కుటుంబం అంతా ధైర్యంగా ఉండాలని వారు కోరారు. ఒక ఆత్మీయ నాయకుడి కుటుంబంలో జరిగిన ఈ నష్టం తమను కలిచివేసిందని పేర్కొంటూ తమ సానుభూతిని తెలిపారు. ఈ పరామర్శలో మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్ చెర్మన్, వ్యాప్తంగా ఉన్న కార్పొరేటర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు మరియు వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి లచ్చ నాయక్ సేవలను స్మరించుకున్నారు. గ్రామానికి వచ్చిన ప్రతి ఒక్కరూ హుస్సేన్ నాయక్ పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకుంటూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు మంజూరు ఇప్పించాలంటూ ఇన్చార్జి ఎంపీడీవో దయాకర్‌కు వినతి




**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి 2019 నాటి సర్పంచ్ లు 2024 సంవత్సరం వరకు అహర్నిశలు కష్టపడి గ్రామాలను అన్నివిధాలా అభివృద్ధి చేసి అప్పులపాలైనారు. చేసిన పనుల బిల్లులు ఇప్పటివరకు రాక నాన ఇబ్బందులు పడుతున్నారు. మొన్నటికీ మొన్న 2023- 24 సంవత్సరం సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డబ్బులు ఎస్టివోలో జమ అయినప్పటికీ మాజీ సర్పంచ్ ల బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు. ఇట్టి విషయమై సంబంధిత ఇంచార్జీ ఎంపీడీవో దయాకర్ కి వినతిపత్రం అందజేసిన మాజీ సర్పంచులు మాదాసు రవి, బోంపెల్లి రాజేశ్వరరావు, స్వరూప, రవి మాలోతు పూర్ణ, శ్రీలత ప్రసాద్,సురేందర్, ప్రభాకర్, కుమార్, మోహన్ రావు, వెంకన్న,అరవింద్, బాలాజీ మాజీ సర్పంచ్ లకు మద్దతుగా వినతిపత్రం ఇచ్చే కార్యక్రమం లో పాల్గొన్న నెక్కోండ మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,బిఆర్ ఎస్ పార్టీ నాయకులు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు కారంగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎస్బిఐ ఆధ్వర్యంలో పిల్లలకు ఉపకరణాలు అందచేత

● గ్రామ సర్పంచ్ రాంపల్లి నిరోషా -శ్రవణ్ గౌడ్






**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామంలో అంగన్వాడీ సెంటర్ 1 కి ఎస్ బీఐ పాన్ ఇండియా సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఏస్ బీఐ ఆధ్వర్యంలో పిల్లలకు అవసమైన అనేక ఉపకారణాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఈడి టీవీ, రైస్ కుక్కర్, వాటర్ ఫిల్టర్, స్టేయిన్లెస్ స్టిల్ ప్లేట్స్, గ్లాసులు, కప్పులు, పిల్లలకు సంబందించిన పలకలు, పుస్తకాలు, పిన్సిల్లు తదితర సామాగ్రిని పంపిణి చేసారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోష- శ్రవణ్ గౌడ్,ఎస్ బీఐ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.అంగన్వాడీ కేంద్రంలో పిల్లల విద్య, పోషణభివృద్ధికి ఇలాంటి సేవలు ఎంతో ఉపయోగపడుతాయి, అని ఆమె పేర్కొన్నారు. మిత్ర హోలీ స్టిక్స్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మీరెడ్డి పాల్గొని పిల్లలకు తినే ప్లేట్స్, వాటర్ బాటిల్స్, బ్యాగులు పంపిణి చేశారు. నెక్కొండ ఏస్ బీఐ బ్రాంచి మేనేజర్ లైలాయా పిల్లలకు ఎల్ఈడి టీవీని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మధురిమ అంగన్వాడీ సూపర్వైజర్ నజ్మా అంగన్వాడీ టీచర్స్ పద్మ, మంజుల ఆయమ్మలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో కమిటీ సమావేశం... 27న సీతారాముల కల్యాణానికి ఘన ఏర్పాట్లు

● చైర్మన్ ధనరాజ్ యాదవ్ అధ్యక్షతన కీలక చర్చలు

● మహా అన్నదాన కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించేందుకు నిర్ణయం

● భక్తుల సౌకర్యార్థం సమగ్ర ఏర్పాట్లపై కమిటీ దృష్టి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 23:** నిజాంపేట్ స్థానిక అభయ ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఈరోజు ఆలయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆలయ కమిటీ చైర్మన్ శెనిగల ధనరాజ్ యాదవ్ అధ్యక్షత వహించారు.ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. కల్యాణ మహోత్సవం రోజున తెల్లవారుజామునే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, వేద మంత్రాల నడుమ శ్రీ సీతారాముల దివ్య కల్యాణాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసే భక్తులందరికీ మహా అన్నప్రసాద వితరణ చేపట్టాలని నిర్ణయించారు.భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, క్యూలైన్లు, పార్కింగ్, భద్రత వంటి సౌకర్యాలను సమగ్రంగా కల్పించేందుకు కమిటీ సభ్యులు నిర్ణయించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను నియమించనున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ, శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచే విధంగా నిర్వహిస్తామని, ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడికి ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు రాము పంతులు వైస్ చైర్మన్లు కోలన్ రాజు మోహన్ రెడ్డి, బైండ్ల నాగరాజు (సన్నీ), ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, కార్యదర్శి సాయి ముదిరాజ్, ట్రెజరర్ టేకుల సుధాకర్ రెడ్డి, సభ్యులు అనంతరెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన -అభివృద్ధి ప్రణాళికలో భాగంగా మినరల్ వాటర్ ప్లాంట్ పారిశుద్ధ్యం

● చిన్న కొర్పూల్ గ్రామ సర్పంచ్, బానోతు అనిత- బద్రు నాయక్




**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని చిన్న కోర్పుల్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సైడు కాలువలు మరియు పరిసర ప్రాంతాలే కాకుండా గ్రామంలోని మినరల్ వాటర్ ప్లాంట్ వాటర్ ట్యాంక్ ను శుద్ధి చేయడం జరిగింది . వాటర్ ట్యాంకులో కోతుల స్వైర విహారం తో వాటర్ కలుషితం కావడం జరిగింది. దాంతో గ్రామ సిబ్బంది బొక్కల సంపత్, ఎలుక వంశీ మరియు సర్పంచ్ బానోత్ అనిత- బద్రు నాయక్ కలిసి వాటర్ ప్లాంట్ ను శుద్ధి చేయడం జరిగింది. గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకునే విధంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు కేవలం వాట్సాప్ గ్రూపులలోనే కాకుండా భవిష్యత్తు ప్రణాళికను ముందస్తు కార్యచరణ విధి,విధానాలను నెరవేర్చడంలో ముందున్నట్లు, ఏదేమైనప్పటికీ గ్రామ అభివృద్ధి కి కచ్చితంగా పాటుపడుతున్నట్లు ఓ ప్రకటన లో తెలియజేయడం జరిగింది.

# సామ్రాజ్యవాదం -మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ కు మనమిచ్చే ఘన నివాళి

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

**ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి**




**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 23:** సామ్రాజ్యవాదం-మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడడమే భగత్ సింగ్ కు మనమిచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సుభాష్ సెంటర్లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి స్థానిక నాయకులతో కలిసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదం తీవ్రస్థాయిలో పేట్రేగిపోతుందని ట్రంపు విచక్షణారహితంగా ఓ నియంతల వ్యవహరిస్తున్నాడని బలహీనమైన దేశాలని ఆసరాగా చేసుకొని యుద్ధం ప్రకటిస్తూ ప్రపంచాన్ని అశాంతి వైపు తీసుకెళ్తున్నాడని అన్నారు. గత కాలం నుండి సామ్రాజ్యవాదం వివిధ రూపాల్లో పెట్రేగిపోతుందని. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ లాంటి త్యాగదనలు ప్రాణాలర్పించి దేశాన్ని సాధించి పెట్టారని. భగత్ సింగ్ లాంటి వీరుల త్యాగాలు వృధా చేసే విధంగా కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని. దేశ సార్వభౌమత్వాన్ని అమెరికన్ సామ్రాజ్యవాదానికి తాకట్టుపెట్టి చోద్యం చూస్తోంది అన్నారు. రహస్యవాణిజ ఒప్పందాలను కుదుర్చుకొని దేశ ఆర్థిక వ్యవస్థని చిన్నాభిన్నం చేసి ధరల పెంపు చేసి సామాన్యులపై భారాన్ని మోపుతోందని అన్నారు. మరోవైపు మత ఉన్మాదంతో దేశ లౌకిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ మనుషుల మధ్య వైశమ్యాలను పెంచి పోషిస్తుందని అన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వ ఆలంబించే మత ఛాందసవాద విధానాలకు వ్యతిరేకంగా దేశంలో ఉన్న యువత పోరాడడమే భగత్ సింగ్ కు మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు పుట్టల ఉదయ్ కుమార్,శానగొండ రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటీ సభ్యుడు బల్గురి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కూరెళ్ళ నరసింహ చారి, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మెట్టు శ్రవణ్ కుమార్,బావండ్లపల్లి బాలరాజు, తోలుపునూరి శ్రీనివాస్, బొడిగ రజిత,పల్లె సత్యం, మునికుంట్ల లెనిన్ అంబటి మల్లారెడ్డి, శానగొండ వెంకటేశ్వర్లు,కొమ్ము అంజయ్య, బర్ల బాబురావు, అప్పల సురేందర్,తాటిపాముల నవీన్, పాలం అంజయ్య,ఆకిటి శీను, ఆకిటి మల్లేష్, ఎర్రోళ్ల నరసింహ, భావనపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహులపేట శ్రీ వెంకటేశ్వర ట్రాక్టర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక ఘనంగా ఎర్రవెంకట్రాం నర్సయ్య అధ్యక్షుడిగా ఏకగ్రీవం

● 31 మంది సభ్యుల సమక్షంలో ఐక్యతతో ఎన్నికలు ● యూనియన్ బలోపేతం, సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని నూతన కమిటీ హామీ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 23:** నర్సింహులపేట మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర ట్రాక్టర్ యూనియన్ ప్రత్యేక సమావేశం ఉత్సాహభరితంగా జరిగింది. మొత్తం 31 మంది సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యూనియన్ అధ్యక్షుడిగా ఎర్రవెంకట్రాం నర్సయ్యను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ఉపాధ్యక్షుడిగా ఆకుతోట నరేష్, కోశాధికారిగా అలువాల నవీన్, ప్రధాన సలహాదారుగా లునావత్ నరేష్ ఎంపికయ్యారు. సభ్యుల ఐక్యతతో ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యాయి.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎర్రవెంకట్రాం నర్సయ్య మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని, ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. సభ్యుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో భూక్య సుక్య, మద్రి జంపయ్య, కాస సందీప్, కొండ్రెడ్డి యాకుబ్ రెడ్డి, వీరన్న, బొల్లం రమేష్, జెట్టి రామ్మూర్తి, మంద ఉదయ్, మంద సందీప్, దూరు యాకయ్య, రేఖ యాకయ్య, నాగరాజు యాదవ్, మంద సాయి తదితరులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు: బీజేపీ మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి



**తొలి అక్షరం/పెద్ద వంగర మార్చి 23 :** ప్రజా సమస్యలపై గళమెత్తే గొంతుకలను అక్రమ అరెస్టులతో అణచివేయాలని చూడటం ప్రభుత్వ మూర్ఖత్వమని బీజేపీ మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు గారి పిలుపు మేరకు నేడు చేపట్టనున్న 'చలో అసెంబ్లీ' ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.సోమవారం తెల్లవారుజామున 5 గంటలకే భాస్కరాచారితో పాటు మండల ప్రధాన కార్యదర్శి ముద్రబోయిన శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు ఆనంద్, దీజేవీ మండల అధ్యక్షుడు మెరుగు సందీప్ తదితరులను పోలీసులు గృహనిర్బంధం చేసి, అనంతరం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా భాస్కరాచారి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉంది. కానీ, నేటి ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో ఆ హక్కులను కాలరాస్తోంది అని మండిపడ్డారు. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించినా ప్రజల పక్షాన బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం, రుణమాఫీ అమలు కోసం, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు, భృతి కోసం,మహిళల రక్షణ మరియు ఇతర ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అక్రమ అరెస్టులతో కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని, ఉద్యమం మరింత బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

## విధి వలయంలో బంధం



తప్పని భారం,
తప్పించుకోని
పారిపోలేని జీవితం.
కర్మ అంటారేమో కానీ,
కన్నీళ్లు కూడా రక్తంలా
మారిపోతున్న నేత్రం.
కలలన్నీ కాలి బూడిదైనా,
కదలని కాలం వేసే గాయం.
మోయలేక విరిగిపోతున్న గుండె,
మౌనంగానే వెతుకుతోంది ఒక మాయం.
విధి రాసిన వికృత రాతకు,
వెలకట్టలేని ఒక విషాద గీతం.
చావు దరి చేరదు.. బతుకు దారి చూపదు,
ఇదేనా మనిషికి రాసిపెట్టిన ఫలితం?

– మీ ఇనుగుర్తి మురళి సింగర్

# భగత్ సింగ్, సుఖదేవ్ రాజ్ గురు నేటి యువతకు ఆదర్శప్రాయులు

● సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు 95వ, వర్ధంతి




**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం అంబేద్కర్ భవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భరతమాత ముద్దుబిడ్డలైనటువంటి భగత్ సింగ్ సుఖ్ దేవ్, రాజ్ గురు 95వ, వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పువ్వులతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ భగత్ సింగ్ నేటి తరం యువతకు ఆదర్శప్రాయులని భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి భగత్ సింగ్ ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని వారు కొనియాడారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ 23 ఏళ్ళ చిరు ప్రాయంలోనే 1931 మార్చ్ 23న తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిపి ఉరితీయబడ్డారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావ శీల విప్లవకారులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని, ఈ కారణంగానే షాహీద్ గా దేశ ప్రజలు కొనియాడారని వారు గుర్తు చేశారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చెలకలపల్లి శ్రీనివాస్ పోరండ్ల రామచందర్ బాగాతి బిక్షపతి పిట్టల బుచ్చమ్మ నీరటి రజిత నీరటి సుగుణ చాగంటి స్వరూప కమలమ్మ తదితరులు పాల్గొని మహనీయులకు నివాళులర్పించారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు




**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 23:** తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ ప్రజల బతుకులను ఆగం చేస్తూ భావితరాలకు భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి అరాచక కమిషన్ల పాలన నిలదీస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు నేతృత్వంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం తలపెట్టిన సందర్భంగా ఈరోజు పోలీసులు రామన్నపేట బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య నీ అక్రమంగా ఇంటిదగ్గర అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది ఇలాంటి అక్రమ అరెస్టులకి భయపడేది లేదని కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో ఇచ్చినటువంటి ఆరు ఆరు గ్యారెంటీలు మహిళలకు 2500 రైతులకు రైతుబంధు ఎకరాకు 15000 వేస్తామని వేయకపోవడం వృద్ధులకు పింఛన్ 4000 ఆడబిడ్డల పెళ్లి చేస్తే తులం బంగారం ఇస్తామన్నాడు స్కూటీలు పంపిణీ చేస్తామని ఇలాంటి అనేక మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి హామీలను నెరవేర్చక పోగా ప్రజలని మభ్యపెడుతూ కడుపుతున్న కాంగ్రెస్ పార్టీ విధానాలని జనాలలోకి బిజెపి తీసుకెళ్లడాన్ని జీర్ణించుకోలేక ప్రజలలో బిజెపికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇలాంటి అరెస్టులు కాంగ్రెస్ ప్రభుత్వం చేయించడం కాంగ్రెస్ దుర్మార్గ పాలనని అంతానికి నాంది అని రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఇలాంటి అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలని ఆపలేరని ప్రజల కోసం పనిచేయడంలో బిజెపి ఎప్పుడు ముందుంటుంది ప్రజల పక్షాన ఎల్లప్పుడూ ఉంటామని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరుగుతుంది రామన్నపేట మండలంలో అరెస్టు చేసిన వారిలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లపు దుర్గయ్య రాజన్న గారి రమేష్ కొడారి వెంకన్న సూరి మల్లేష్ తదితరులని అరెస్టు చేయడం జరిగింది

## ఆర్థిక సహాయం అందజేత

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 23:** శ్రీ మల్లికార్జున స్వామి లారీ అసోసియేషన్ తరపున గత కొన్ని రోజుల క్రితం లారీ యాక్సిడెంట్ లో గాయపడిన తోటి డ్రైవర్ గుండాల నరేష్ తండ్రి శ్రీను అసోసియేషన్ తరపున సాయం చేయడం జరిగినది అధ్యక్షులు కశీబాలపల్లి శ్రీశైలం ఉపాధ్యక్షులు ఇ శీజమూరు శ్రీను కార్యదర్శి భూలచి మహేష్ కార్యదర్శి గట్టు సుందర్ సభ్యులు శిరబోయిన వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగినది



# మిత్రుడికి కుటుంబానికి ఆర్ధిక సాయం



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 23:** రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందినపగిళ్ల రమేష్ తల్లి మరణించిన విషయం తెలుసుకున్న పదవ తరగతి 2011&2012 విజ్ఞాన వర్ధిని హైస్కూల్ విద్యార్థులు స్నేహితునికి 13500/-ఆర్థిక సహాయం అందించడం జరిగినది పూర్వ విద్యార్థులుదగ్గుల నవీన్ వీరమల్ల శివ గుణగంటి కృష్ణ బెల్లి నవీన్ కళ్లెం ఉపేందర్ కందుల శ్రీశైలం మిరియాల శ్రీమన్నారాయణ, నక్క రుక్కయ్య, గుడ్డేటి గణేష్, పోషబోయిన సతీష్, గర్దాసు సతీష్, పావురాల మచ్చ గిరి, బుంగ ప్రవీణ్, కడారి శ్యాంసుందర్, ఆవుల నిఖిల్, దండిగ శంకర్, చిందం శంకర్, జల్ల సాయిప్రసాద్, బొడిగె నవీన్, సంకు ప్రశాంత్, కాటేపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.


## బెల్లి జనార్ధన్ యాదవ్ మృతి బాధాకరం: దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 23:** నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన ఆత్మీయ మిత్రుడు ఇంటర్ క్లాస్ మేట్ అయిన లిమాజీ ఆర్మీ ఫిలిం ప్రొడ్యూసర్ ట్రైనర్ యాక్టర్ మోటివేషనల్ స్పీకర్ న్యూ యంగ్ ఎం కె టి జి అయిన బెల్లి జనార్ధన్ యాదవ్ లి ప్రమాదవశాత్తు మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలోగార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరబోయిన నరసింహ యాదవ్కట్టంగూర్ మండలం మాజీ జెడ్పిటిసిముక్కాముల శేఖర్ సర్పంచ్ కట్టంగూర్ చింత పున్నమయ్య పాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బెల్లి శేఖర్ యాదవ్,రాజు,మాచర్ల జానయ్య, రవి, యాదగిరి, శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...

**- కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ సర్పంచ్ పల్లివాడ**




**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 23:** రామన్నపేట మండలంలో పల్లివాడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని గ్రామ సర్పంచిగా అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలుప్రధానంగా గ్రామంలో ఉన్న ప్రతి పౌరునికి త్రాగునీటి సమస్య లేకుండా చేశాననివీధిలైట్ల సమస్య గ్రామ ప్రజలకు లేకుండా చేశాననిగ్రామంలో ప్రతి రోజు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా గ్రామ ప్రజల గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ప్రతిరోజు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం జరిగిందని గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది అనిగ్రామ ప్రజల ఆరోగ్యమే ముఖ్యంగా భావించిగ్రామంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది మండలంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపినారు

## స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సాయం

**తొలి అక్షరం/నడికూడ,మార్చి 23 :** తమతో పాటు కలిసి చదువుకున్న తోటి మిత్రునికి ఆర్థిక సాయం అందించారు. మండలంలోని వరికోల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి 2012 వ సంవత్సరం బ్యాచ్ కి చెందిన దొగ్గెల సునీల్ తల్లి కోమల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో సునీల్ తో కలిసి చదువుకున్న స్నేహితులు తమ మిత్రుడికి ఆర్థిక సహాయం అందించారు.సాయం చేసిన వారిలో ఓరుగంటి సంపత్, రామంచ విష్ణు, తవిటి సురేష్, చింతల రజనీకాంత్, పకిడే శివాజీ, చింతల రాజు, గోల్కొండ ప్రగత్ లు ఉన్నారు.

# నవమి తిథి రెండు రోజులు.. మరి పండుగ ఏ రోజు? నిజాంపేట్ అభయ ఆంజనేయస్వామి ప్రధాన అర్చకులు రాము పంతులు స్పష్టత!

**రామచంద్రుని కళ్యాణానికి ముహూర్తం ఖరారు: మార్చి 27నే 'శ్రీరామనవమి'!**

**తిథి సందిగ్ధతకు శాస్త్రోక్త ముగింపు.. ఉదయ తిథికే పండితుల మొగ్గు**

**భద్రాద్రి బాటలోనే నిజాంపేట్ వేడుకలు: ప్రధాన అర్చకులు రాము పంతులు ప్రకటన**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 23:** రామ నామ స్మరణతో పులకించే చైత్ర శుద్ధ నవమి పర్వదినంపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ఈ ఏడాది నవమి తిథి రెండు రోజులు (మార్చి 26, 27) స్పృశించడంతో పండుగ ఎప్పుడనే చర్చకు నిజాంపేట్ ఆంజనేయ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు రాము పంతులు శాస్త్రోక్తమైన వివరణ ఇచ్చారు. సూర్యోదయ కాలంలో ఉన్న తిథినే ప్రామాణికంగా తీసుకోవాలన్న ధర్మశాస్త్ర నిర్ణయం మేరకు, మార్చి 27, శుక్రవారం రోజే 'శ్రీరామనవమి' వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. **శాస్త్ర నిర్ణయం.. సర్వసమ్మతం!** హిందూ పంచాంగం ప్రకారం, మార్చి 26 (గురువారం) మధ్యాహ్నం 2:18 గంటలకే నవమి తిథి ప్రవేశిస్తున్నప్పటికీ, మరుసటి రోజు మార్చి 27 (శుక్రవారం) మధ్యాహ్నం 12:36 గంటల వరకు తిథి శేషం ఉంది. సూర్యోదయ సమయంలో ఏ తిథి ఉంటుందో ఆ రోజే పండుగ జరుపుకోవడం మన సంప్రదాయం. దీనిని అనుసరించి, శుక్రవారమే శ్రీరామ జన్మవార్షికోత్సవం, సీతారాముల కళ్యాణ మహోత్సవాలను నిర్వహించడం శాస్త్ర సమ్మతమని పండితులు, సిద్ధాంతులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. **గ్రామంలో ఆధ్యాత్మిక శోభ..** దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచల క్షేత్రంలో సైతం మార్చి 27నే స్వామివారి కళ్యాణం జరగనుంది. అదే క్రమంలో మన నిజాంపేట్ నివాసితులు కూడా శుక్రవారం రోజే ఇళ్లలో, దేవాలయాలలో శ్రీరామ నవమి వేడుకలు జరుపుకోవాలని రాము పంతులు సూచించారు. "లోకా సమస్తా సుఖినోభవంతు" అనే ఆకాంక్షతో గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణాన్ని జరిపించి, పానకం, వడపప్పు ప్రసాదాలను స్వీకరించాలని కోరారు. ఆ కోదండ రాముని ఆశీస్సులు ప్రతి ఇంటిపై, ప్రతి మనసుపై ఉండాలని ఆయన మనసారా ఆశీర్వదించారు.



# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు: విశాఖ ప్రవేట్ ఇండస్ట్రీస్ లేబర్ కాంటాక్ట్ సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ఘన నివాళి

**తొలి అక్షరం/మాడుగులపల్లి/మార్చి 23:** భారత స్వాతంత్ర్య పోరాట యోధుడు, విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని మాడుగుల పల్లి మండలం కుక్కడం గ్రామంలో విశాఖ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఉరితాడును సైతం చిరునవ్వుతో ముద్దాడిన మహావీరుడు భగత్ సింగ్ అని శ్రీనివాస్ కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగిన అనేక ఉద్యమాలకు భగత్ సింగ్ స్ఫూర్తిప్రదాతగా నిలిచారని పేర్కొన్నారు.



ప్రస్తుత తరుణంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సవాళ్లను తిప్పికొట్టడానికి అందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. యువత మరియు కార్మికులు భగత్ సింగ్ ఆశయ సాధన కోసం నడుం బిగించాలని కోరారు. భగత్ సింగ్ కలలుగన్న దోపిడీ లేని సమాజం కోసం కార్మిక వర్గం నిరంతరం పోరాడాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఖమ్మంపాటి పరశు రాములు, విశాఖ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గుడుగుంట్ల శ్రీధర్, గుర్రాల కొండల్, బొంగర్ల శ్రీను తదితరులు పాల్గొని భగత్ సింగ్ అమరత్వానికి జోహార్లు అర్పించారు.

# ఓబీసీ చైర్మన్ శంకర్ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు

**● కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి23:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం చైర్మన్గా నియమితులైన షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా కలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గాంధీభవన్ లో ఆయనను కలుసుకుని శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పార్టీకి, ముఖ్యంగా ఓబీసీ వర్గాల అభివృద్ధికి శంకర్ గారి నాయకత్వం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో ఆయనకు ఉన్న అనుభవం, కృషి ఈ కొత్త బాధ్యతలో మరింత ప్రతిఫలిస్తుందని తెలిపారు.అలాగే, శంకర్ ఈ పదవిలో విజయవంతంగా పనిచేసి పార్టీకి, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓబీసీల అభ్యున్నతి కోసం బాధ్యతగా ముందడుగు

**● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. ● టీపీసీసీ ఓబీసీ రాష్ట్ర చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి.. ● హాజరైన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, అసెంబ్లీ విప్ ఆది శ్రీనివాస్..**

**● గాంధీభవన్‌లో ఘనంగా ప్రమాణస్వీకారం ఉత్సవం**





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి23:** ఓబీసీల అభ్యున్నతి కోసం అంకితభావంతో కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. హైదరాబాదులోని గాంధీభవన్ లో ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఇది ఒక కీలక ఘట్టంగా చెప్పవచ్చు. ఈ బాధ్యతలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారికంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీ వర్గాల అభివృద్ధి కోసం తాను మరింత కృషి చేస్తానని, సామాజిక న్యాయం సాధనలో ముందుండి పని చేస్తానని స్పష్టం చేశారు. ఓబీసీ సమాజానికి అవకాశాలు పెంపొందించడమే తన ప్రధాన లక్ష్యం అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వీర్లపల్లి శంకర్ నాయకత్వంలో ఓబీసీ విభాగం మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఆయన సమర్థతకు తగిన బాధ్యతను అధిష్టానం అందజేసిందని పేర్కొన్నారు. **అభినందనల వెలువ..** ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అసెంబ్లీ విప్ ఆది శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, సీనియర్ నాయకుడు కాశీనాథ్ రెడ్డి తదితరులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అభినందనలు తెలిపారు. గాంధీ భవన్ కు షాద్ నగర్ నుంచి పెద్ద ఎత్తున నాయకులు బయలుదేరారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం జయ జయ ధ్వానాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.

# డ్రైనేజీ పనులను ప్రారంభించిన నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన వినియోగంలోకి తీసుకొస్తాం

**● మోత్కుల గూడా గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి23:** నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో అభివృద్ధి పనులకు ఊపందింది. గ్రామంలోని 01 వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూడ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం అత్యంత అవసరమని తెలిపారు.నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ఇప్పటి వరకు డ్రైనేజీ సౌకర్యం సరిగా లేకపోవడంతో వర్షాకాలంలో మురుగునీరు నిల్వ ఉండి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టామని వివరించారు.స్థానికులు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూడ డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే పరిశుభ్రత పెరగడంతో పాటు వ్యాధులు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తూ వర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వానరసి నరసింహులు,వార్డు సభ్యులు లక్ష్మమ్మ, జెట్ట నాగేష్, రమేష్, గ్రామ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేములకు శుభాకాంక్షలు తెలిపిన సిరిగిరెడ్డి మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామన్నపేట

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 23:** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విప్ పదవి ఇవ్వడం చాలా గొప్ప విషయమని రామన్నపేట మండల పార్టీ అధ్యక్షులు సిరిగి రెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసినసాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి. రవిచంద్రరామన్నపేట సింగిల్ విండో మాజీ చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్ జెల్ల వెంకటేష్ పూస బాకిషన్ గుత్త నర్సిరెడ్డి శంభాల వెంకన్న . ఎర్ర శేఖర్ నీలా మహేష్ తదితరులు పాల్గొన్నారు



# జర్నలిజం పేరుతో దందాలు ఇక సహించం

**నకిలీ జర్నలిస్టుల భరతం పడతాం**

**జర్నలిస్టుల సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఖాజాపాషా కేపి**





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి23:** జర్నలిజం అనే పవిత్ర వృత్తిని కొందరు నకిలీ వ్యక్తులు బ్లాక్మెయిల్ దందాలకు వేదికగా మార్చుతున్నారని,ఇకపై అలాంటి చర్యలను సహించబోమని , సీనియర్ జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఎండి ఖాజాపాషా (కెపి) హెచ్చరించారు. షాద్నగర్ పట్టణ కేంద్రంలోని దేవి గ్రాండ్ లో సోమవారం టీ డబ్ల్యూ జేఎఫ్ డివిజన్ అధ్యక్షుడు జే రాఘవేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో అధ్యక్షతన కొనసాగింది. లట్టుపల్లి మోహన్ రెడ్డి మాట్లాడుతూ...నకిలీ జర్నలిస్టుల చర్యల వల్ల అసలైన జర్నలిస్టుల ప్రతిష్ట దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిజం అనేది సేవా వృత్తిగా భావించి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. జర్నలిజాన్ని పార్ట్టైమ్గా స్వీకరించి, ఇతర వృత్తులతో జీవనం సాగించవచ్చని అన్నారు. సరైన శిక్షణతో జర్నలిజం ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు.కేపీ మాట్లాడుతూడ జర్నలిస్టుల పేరుతో దాడులు చేయడం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు. జర్నలిస్టులు సంఘటన స్థలాలకు వెళ్లి సమాచారం సేకరించి వార్తలు అందించాల్సిన బాధ్యత కలిగి ఉంటారని,దాడులకు పాల్పడే వారిని జర్నలిస్టులుగా పరిగణించలేమన్నారు. నకిలీ జర్నలిస్టుల కారణంగా ప్రజల్లో అపోహలు పెరుగుతున్నాయని,అసలైన రిపోర్టర్లపై ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు.ఫరూక్నగర్ మండలం విఠ్యాల గ్రామంలో జర్నలిస్టుల పేరుతో జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూడఇలాంటి చర్యలను అరికట్టేందుకు ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. అవసరమైతే పోలీసులకు, అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని పేర్కొన్నారు. సమావేశంలో పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూడ అసలైన జర్నలిస్టులను గుర్తించే విధంగా జాబితా రూపొందించి అధికారులకు అందించాలని సూచించారు.ఇతర ప్రాంతాల నుంచి వచ్చి బ్లాక్మెయిల్ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.జర్నలిస్టులకు ప్రెస్ కార్డులు జారీ చేసి న్యాయం చేయాలని అభిప్రాయంవ్యక్తం చేశారు.జర్నలిస్టుల ఐక్యతతోనే ఇలాంటి సమస్యలకు పరిష్కారం సాధ్యమని, ఏప్రిల్ మొదటి లేదా రెండో వారంలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాఘవేందర్, ప్రధాన కార్యదర్శి నరేష్,జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కస్తూరి రంగనాథ్, టి. సంజీవ్ కుమార్, సరాపు రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి సాయినాథ్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు రాకేష్ , ఖాజా సోహెల్, చందర్ రాజు, భాస్కర్, నరేందర్, సురేందర్, ధరం పాల్, షకీల్, ఆనంద్, అజీమ్, శేఖర్, రాజు, రియాజ్, అశోక, ఆవుల రమేష్,దిర్శనంశంకర్,వానరసి జగన్, మురళీ పాల్గొన్నారు.

# అనుమానం...అఘాయిత్యంగా మారింది

- భార్యను హతమార్చి, బైక్పై శవం తరలించిన భర్త
- గంటల్లోనే నిందితుడిని పట్టుకున్న పోలీసులు
- వివరాలను వెల్లడించిన ఏసిపి నారాయణ




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి23:** భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఆమెను హతమార్చి, అనంతరం మృతదేహాన్ని పొలంలో పడేసిన ఘటన షాద్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....మహబూబ్నగర్ జిల్లా వీరన్నపేటకు చెందిన పానుగంటి నర్సింలు (31), శోభ అలియాస్ శోభారాణి (33)ని నాలుగేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి మూడేళ్ల కుమార్తె ఉంది. శోభకు ముందుగా జరిగిన వివాహం ద్వారా ఒక కుమారుడు ఉన్నాడు.కొంతకాలం సజావుగా సాగిన వీరి దాంపత్య జీవితం, నర్సింలు మద్యానికి బానిస కావడంతో కలహాలకు దారి తీసింది. వేధింపులు భరించలేక శోభ తన కుమార్తెతో కలిసి రంగారెడ్డిగూడెంలోని తల్లి వద్ద నివసిస్తోంది.భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న నర్సింలు, ఈ నెల 21న నీ కొడుక్కి సైకిల్ కొనిస్తానంటూ శోభను మహబూబ్నగర్కు పిలిపించాడు.అక్కడ జరిగిన వాగ్వాదం సందర్భంగా ఆమెను హతమార్చినట్లు పోలీసులు తెలిపారు.అనంతరం మృతదేహాన్ని అర్ధరాత్రి సమయంలో బైక్పై తీసుకెళ్లి రంగారెడ్డిగూడెం శివారులోని పొలంలో పడేసి పరారయ్యాడు. మరుసటి రోజు ఉదయం స్థానికుల సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించిన పోలీసులు లింగంపల్లిలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి సెల్ఫోన్, హత్యకు ఉపయోగించిన వస్తువు, రక్తపు మరకలున్న దుస్తులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఇన్స్పెక్టర్ కె. సీతారాం, ఎస్ఐలు సుశీల, శ్రీకాంత్, రాజేశ్వర్, శివరెడ్డిలను ఫ్యూచర్ సిటీ కమిషనర్, షాద్నగర్ డీసీపీ అభినందించారు.

# తారు రోడ్డుతో... తప్పని తిప్పలు

**కంకర పరిచి పనులు అర్ధాంతరంగా నిలిపివేత**

**పనులను పునరుద్ధరించి... బీటీ రోడ్డు పూర్తి చేయాలి**


**జీడి గడ్డ తండా రైతులు, విద్యార్థులు, ఉద్యోగస్తుల విజ్ఞప్తి**




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 23:** ఎన్నో ఏళ్ల పోరాటం తరువాత మంజూరైన బీటీ రోడ్డు ఇప్పుడు ప్రజలకు ఉపశమనం ఇవ్వాల్సింది పోయి మరింత ఇబ్బందులకు గురి చేస్తోంది.వెలిజర్ల జీడిగడ్డ తండా మధ్య నిర్మాణంలో ఉన్న ఈ రహదారి పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఈ రోడ్డు కోసం గ్రామస్థులు ఎన్నో సార్లు అధికారులను కలసి, నిరసనలు చేపట్టి చివరకు బీటీ రోడ్డు మంజూరు చేయించుకున్నారు.కంకర పరిచి పనులు ప్రారంభించడంతో ఇక తమ కష్టాలకు ముగింపు దొరికిందని ఆనందించారు.అయితే పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో మళ్లీ మొదటికి చేరిన పరిస్థితి ఏర్పడింది.స్థానికుల వివరాల ప్రకారం... సంవత్సరం క్రితం ఈ రహదారి మంజూరు కాగా, కేవలం కంకర పరచడం వరకు మాత్రమే పనులు జరిగాయి. అనంతరం ఎటువంటి పురోగతి లేకపోవడంతో రహదారి మరింత ప్రమాదకరంగా మారింది.ఈ రహదారిపై ప్రయాణించడం వాహనదారులకు సవాలుగా మారింది.గుంతలు, అసమతుల్య మార్గం కారణంగా వాహనాలు తరచుగా దెబ్బతింటున్నాయి. రైతులు తమ వ్యవసాయ పనులకు వెళ్లడంలో ఇబ్బందులు పడుతున్నారు.ఉద్యోగులు, విద్యార్థులు రోజువారీ ప్రయాణంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రికి తరలించడం కూడా కష్టసాధ్యంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ రహదారిపై ప్రయాణిస్తే వాహనాలు తప్పకుండా చెడిపోతాయి.సంపాదించిన డబ్బంతా మరమ్మతులకే వెచ్చించాల్సి వస్తుందంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పనులను వెంటనే పూర్తి చేయాలని, రహదారిని వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపాలని,త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఇంకా నిర్లక్ష్యం కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

# షాద్నగర్లో పెట్రోల్ కొరత.. బంకుల్లో "నో స్టాక్" బోర్డులు

- ప్రభుత్వ సెలవు దినాలు సందర్భంగా పెట్రోల్ కొరత
- బంకు నిర్వాహకులు సమాచారం
- కొత్త స్టాక్ కోసం ట్యాంకర్లు బయలుదేరాయని చెప్తున్న బంకు నిర్వాహకులు




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి23:** షాద్నగర్ పట్టణంలో పెట్రోల్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది. పలు పెట్రోల్ బంకుల్లో "నో స్టాక్" బోర్డులు దర్శనమిస్తూ వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. డీజిల్ మాత్రం అందుబాటులో ఉన్నప్పటికీ, పెట్రోల్ కోసం ప్రజలు ఒక బంక్ నుంచి మరో బంక్కు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రభుత్వ సెలవుదినాల నేపథ్యంలో సరఫరాలో ఆలస్యం జరిగిందని బంక్ యాజమాన్యాలు చెబుతున్నాయి. ఇదే సమయంలో అంతర్జాతీయ పరిస్థితులుఅమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు ఇంధన సరఫరాపై ప్రభావం చూపుతున్నాయా...? రాష్ట్రంలోని కొరత ఏర్పడిందా...? అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి.పెట్రోల్ బంక్ యాజమాన్యాల ప్రకారం, కొత్త స్టాక్ కోసం ట్యాంకర్లు ఇప్పటికే బయలుదేరినట్లు తెలుస్తోంది.అయితే అక్కడ కూడా సరఫరా పరిస్థితి ఎలా ఉందో స్పష్టత రావాల్సి ఉంది.ఈ నేపథ్యంలో షాద్నగర్ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.త్వరగా సరఫరా పునరుద్ధరించాలని వాహనదారులు కోరుతున్నారు.అధికారులు ఈ సమస్యపై స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా భగత్ సింగ్ విగ్రహావిష్కరణ

- విప్లవ వీరుల ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలి: వక్తలు






**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి23:** భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్లు కేవలం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరులు మాత్రమే కాకుండా, సమాజంలో సమానత్వం, శోషణ రహిత వ్యవస్థ కోసం పోరాడిన గొప్ప విప్లవకారులని పేర్కొన్నారు. వారు భారత స్వాతంత్ర్య పోరాటానికి కొత్త దిశను చూపుతూ యువతలో ఆలోచనా స్వేచ్ఛ, ధైర్యం, త్యాగస్ఫూర్తిని నింపారని ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు.భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహావీరులు భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా షాద్నగర్లో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ఘనంగా ఆవిష్కరించారు.ముఖ్య అతిథులు తమ ప్రసంగాల్లో భగత్ సింగ్ తన రచనలు, ప్రసంగాల ద్వారా సామాజిక అసమానతలు, కుల వివక్ష, ఆర్థిక దోపిడీపై తీవ్రంగా స్పందించారని, ఆయన కలలుగన్న సమాజం శోషణలేని సమాజమని వక్తలు వివరించారు. నేటి పరిస్థితుల్లో దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, విద్యా రంగంపై తగ్గుతున్న నిధులు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణ, సామాజిక అసమానతలు, ఇవి భగత్ సింగ్ భావజాలానికి విరుద్ధమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వక్తలు ప్రభుత్వాలపై విమర్శలు గుప్పిస్తూ....విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రజలకు హక్కులుగా అందాల్సిన సేవలను నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో భగత్ సింగ్ చూపిన మార్గంలోనే యువత పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు మాట్లాడుతూ.... విద్యారంగాన్ని రక్షించడానికి విద్యార్థి ఉద్యమాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ప్రజా ఉద్యమాల ద్వారానే హక్కులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్ మాట్లాడుతూ...భగత్ సింగ్ భావజాలం కేవలం చరిత్ర పాఠాల్లో కాకుండా నేటి సమాజంలో కూడా ఆచరణలో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులు, యువజనులు విమర్శనాత్మక ఆలోచనతో సమాజ సమస్యలను అర్థం చేసుకుని పోరాటాలకు నాయకత్వం వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకటప్ప మాట్లాడుతూ....నాడు తెల్ల దొరలకు వ్యతిరేకంగా అమరులు భగత్ సింగ్ రాజు గురు సుఖ్ దేవ్ పోరాడుతూ అతి చిన్న వయసులో ఉరికొయ్యలని ముద్దాడితే నేటి పాలకులు మళ్లీ విదేశీ గుత్త పెట్టుబడిదారులకు దాసోహం అవుతూ ఆర్థిక సంపదను దోచిపెట్టాడే కాకుండా దేశ సార్వభౌమత్వాన్ని కూడా అమెరికా లాంటి దేశాలకు తాకట్టు పెట్టుకున్న సందర్భంలో యువత భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు కార్మిక సంఘాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమము జె వి వి కురుమయ్య అధ్యక్షతన జరిగింది కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల విద్యాధికారి శ్రీ టీ మనోహర్, జె వి వి రాష్ట్ర కార్యదర్శి పి వెంకటరమణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ నర్సింలు జేఏసీ నాయకులు జనార్దన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్,టీ జి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ ,జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, యువసత్తా లక్ష్మణ్ కుమార్, సిఐటియు నాయకులు చంద్రమౌళి, ఐద్వా లక్ష్మి , వివిధ ప్రజా సంఘాలు నాయకులు మహమ్మద్ బాబు కావాలి రాజు అదిల్, చరణ్,బబ్లు, అజయ్ రెడ్డి, చెర్రీ యశ్వంత్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అధిక మొత్తంలో పాల్గొని సభను విజయవంతం చేయడం జరిగింది.



# 20 మంది కోర్ టీమ్‌తో టీమిండియా సిద్ధం

క్రికెట్ ప్రపంచంలో అతిపెద్ద సమరం వన్డే వరల్డ్ కప్ 2027కు ఇంకా సమయం ఉన్నప్పటికీ, టీమిండియా సెలెక్టర్లు అప్పుడే తమ మాస్టర్ ప్లాన్‌ను రెడీ చేసేశారు. ఒకవైపు ఆటగాళ్లందరూ ఐపీఎల్ 2026 హడావుడిలో ఉంటే, మరోవైపు బీసీసీఐ సెలెక్షన్ కమిటీ మాత్రం మిషన్ 2027 కోసం 20 మంది కోర్ టీమ్ (ప్రధాన ఆటగాళ్లు)ను దాదాపు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీ కోసం సెలెక్టర్లు వేస్తున్న వ్యూహాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. సౌతాఫ్రికా, జింబాబ్వేలోని పిచ్‌లు ఫాస్ట్ బౌలర్లకు స్వర్గధామం. బంతి బాగా బౌన్స్ అవ్వడమే కాకుండా వేగానికి సహకరిస్తాయి. అందుకే సెలెక్టర్లు ఆరుగురు స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్లను తమ 20 మంది జాబితాలో చేర్చారు. జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, హార్దిక్ పాండ్యా, అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణలతో పాటు యంగ్ సెన్సేషన్ హర్షిత్ రాణా కూడా ఈ రేసులో ఉన్నారు. అయితే, గత వరల్డ్ కప్‌లో వికెట్ల వేట సాగించిన మొహమ్మద్ షమీ పేరు ఈ లిస్టులో లేకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఫిట్‌నెస్, వయస్సు రీత్యా షమీని పక్కన పెట్టి యువతరం వైపు మొగ్గు చూపాలని సెలెక్టర్లు భావిస్తున్నట్లు సమాచారం. చాలా కాలంగా అభిమానుల మనసులో మెదులుతున్న ప్రశ్న.. 2027 వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఉంటారా అని. తాజా సమాచారం ప్రకారం, సెలెక్టర్లు సిద్ధం చేసిన 20 మంది జాబితాలో ఈ ఇద్దరు దిగ్గజాల పేర్లు కూడా ఉన్నాయి. జట్టుకు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ, రోహిత్, కోహ్లీ అనుభవం జట్టుకు అవసరమని సెలెక్టర్లు భావిస్తున్నారు. యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్, ఇషాన్ కిషన్ వంటి యువ ఆటగాళ్లకు వీరిద్దరి మార్గదర్శకత్వం తోడైతే కప్పు గెలవడం సులువని బోర్డు యోచిస్తోంది. తాము అనుకున్న 20 మంది ఆటగాళ్ల ఫిట్‌నెస్, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్, ప్రస్తుత ఫామ్‌ను నిశితంగా గమని స్తారు. ఐపీఎల్ ముగిసిన తర్వాత ఈ 20 మంది నుం చి తుది 15 మందిని వరల్డ్ కప్ స్క్వాడ్ కోసం ఎంపిక చేయనున్నారు. సంజూ శాంసన్, అభిషేక్ శర్మ వంటి ఆటగాళ్లు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.



# ఐపీఎల్ కోసం వెళ్తే కఠిన చర్యలు: విదేశీ ఆటగాళ్లకు పీసీబీ ఛైర్మన్ వార్నింగ్



చివరి నిమిషంలో పాకిస్థాన్ సూపర్ లీగ్(పీఎస్‌ఎల్) నుంచి తప్పుకునే విదేశీ ఆటగాళ్లను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఛైర్మన్ మోహ్‌సిన్ నఖ్వీ హెచ్చరించాడు. ఐపీఎల్ 2026 సీజన్ కోసం పీఎస్‌ఎల్ నుంచి తప్పుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాడు. వరుసగా రెండో ఏడాది కూడా పాకిస్థాన్ సూపర్ లీగ్(పీఎస్–ఎల్), ఐపీఎల్‌లు ఒకే సమయంలో జరగనున్నాయి. దాంతో చాలా మంది విదేశీ ఆటగాళ్లు పీఎస్‌ఎల్‌ను వదిలేసి ఐపీఎల్ ఆడేందుకు మొగ్గు చూపుతున్నారు. జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరాబాని, శ్రీలంక స్టార్ ఆల్‌రౌండర్ దసన్ షనక, ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సామ్ కరణ్ పీఎస్‌ఎల్‌ను వీడి ఐపీఎల్ ఆడేందుకు సిద్ధమయ్యారు. చివరి నిమిషంలో ఈ ఆటగాళ్లు పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫ్రాంచైజీలతో తమ ఒప్పందాలను రద్దు చేసుకున్నారు. ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టుతో బ్లెస్సింగ్ ముజారాబానీ, లాహోర్ ఖలందర్స్ జట్టుతో దసన్ షనక తమ కాంట్రాక్టులను వదులుకున్నారు. ఈ వ్యవహారంపై స్పందించిన మోహ్‌సిన్ నఖ్వీ విదేశీ ఆటగాళ్లపై విమర్శలు గుప్పించాడు. 'మేం రూల్స్ ప్రకారం ఆటగాళ్లపై చర్యలు తీసుకుంటాం. గతేడాది పెషావర్ జల్మీకి ఆడిన కార్బిన్ బోష్.. ఆఖరి నిమిషంలో జట్టును వీడి ముంబై ఇండియన్స్‌లో చేరాడు. దాంతో పీఎస్‌ఎల్ ఆడకుండా అతనిపై ఏడాది పాటు నిషేధం విధించారు. ఈ సారి కూడా అదే విధమైన కఠిన చర్యలు తీసుకుంటాం.

# ప్రాక్టీస్ మ్యాచ్‌లో దుమ్మురేపిన కోహ్లీ

ఐపీఎల్ 2026 సీజన్ కోసం డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) సిద్ధమవుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా టైటిల్ నిలబెట్టుకోవడమే లక్ష్యంగా సన్నద్ధమవుతోంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ప్రాక్టీస్ క్యాంప్‌లో ముమ్మరంగా సాధన చేస్తోంది. మరో 5 రోజుల్లో ఈ క్యాష్ రిచ్ లీగ్ తెరలేవనుండటంతో అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకోంటుంది. ఈ సన్నాహకాల్లో భాగంగా ఆదివారం ఇంట్రా స్క్వాడ్ ప్రాక్టీస్ మ్యాచ్ ఆడింది. జట్టులోని ఆటగాళ్లంతా రెండు జట్లుగా విడిపోయారు. ఒక జట్టుకు కృనాల్ పాండ్యా సారథ్యం వహించగా.. మరో జట్టును వెకంటేష్ అయ్యర్ నడిపించాడు. ఈ సన్నాహక మ్యాచ్‌లో జితేశ్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్ చెలరేగాడు. 37 బంతుల్లోనే 81 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. గత సీజన్ తరహాలోనే ఈ సీజన్‌లోనూ ఆర్‌సీబీ ఫినిషర్‌గా సత్తా చాటేందుకు రెడీ అయ్యాడు. అతని తర్వాత ఆస్ట్రేలియా ఆటగాడు టిమ్ డేవిడ్ 14 బంతుల్లో 36 పరుగులు చేశాడు. రూ.7 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన వెంకటేష్ అయ్యర్ 16 బంతుల్లో 30 పరుగులు చేశాడు.ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఆర్‌సీబీ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 12 బంతుల్లో 3 సిక్సలతో 29 పరుగులు చేశాడు. తక్కువ పరుగులే చేసినా.. దూకుడుగా ఆడాడు. వెంకటేశ్ అయ్యర్‌ను మిడిలార్డర్‌లో ఆడించాలనే యోచనలో ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌కు సంబంధించిన ఒక వీడియోను ఆర్‌సీబీ ఫ్రాంచైజీ సోమవారం సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ వీడియోలో కృనాల్ పాండ్యా మాట్లాడుతూ.. 'ఇది ఒక గొప్ప




ప్రాక్టీస్ మ్యాచ్. భువనేశ్వర్ కుమార్, అభినందన్ సింగ్, మంగేష్ యాదవ్ బౌలింగ్‌లో బాగా రాణించాడు. జితేష్ శర్మ, టిమ్ డేవిడ్, వెంకటేష్ అయ్యర్, విరాట్ కోహ్లీ అద్భుతంగా బ్యాటింగ్ చేశారు'అని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఆర్‌సీబీ తమ తొలి టైటిల్‌ను అందుకున్న విషయం తెలిసిందే. ఈ జోరును తాజా సీజన్‌లోనూ కొనసాగించి టైటిల్ నిలబెట్టుకోవాలనే పట్టుదలతో ఉంది. ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌లోనే ఆర్‌సీబీ.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఫస్టాఫ్ షెడ్యూల్‌లో ఆర్‌సీబీ.. చిన్నస్వామి స్టేడియంలో రెండు మ్యాచ్‌లు ఆడనుంది. గౌహతిలో రాజస్థాన్ రాయల్స్, ముంబైలో ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది.

# ఐసీసీ అవార్డుల్లో భారత్, పాక్ జోరు..

**• ఫర్హాన్, అరుంధతి రెడ్డిలదే హవా**

అంతర్జాతీయ క్రికెట్ మండలి ఫిబ్రవరి 2026 నెలకు సంబంధించి ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డులను ప్రకటించింది. ఈసారి భారత్, పాకిస్థాన్ ఆటగాళ్లు చెరో అవార్డును దక్కించుకోవడం విశేషం. పురుషుల విభాగంలో పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్, మహిళల విభాగంలో భారత పేసర్ అరుంధతి రెడ్డి ఈ ప్రతిష్టాత్మక అవార్డులను సొంతం చేసుకున్నారు. ముఖ్యంగా ఇటీవలే ముగిసిన టీ20 వరల్డ్ కప్ 2026లో అద్భుత ప్రదర్శన చేసినందుకు ఫర్హాన్ కు ఈ గౌరవం దక్కింది. పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ టీ20 వరల్డ్ కప్ 2026లో మునుపెన్నడూ లేని విధంగా చెలరేగిపోయాడు. పాకిస్థాన్ జట్టు సూపర్–8 దశలోనే నిష్క్రమించినప్పటికీ, ఫర్హాన్ వ్యక్తిగత ప్రదర్శన మాత్రం ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. కేవలం 6 ఇన్నింగ్స్‌ల్లోనే 76.6 సగటుతో 383 పరుగులు రాబట్టాడు. ఇందులో రెండు అద్భుతమైన సెంచరీలు ఉండటం గమనార్హం. 160కి పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన అతడు, టోర్నీలో ఏకంగా 18 సిక్సర్లు, 37 ఫోర్లతో స్టేడియాలను హోరెత్తించాడు. ఈ నిలకడైన ప్రదర్శనే అతడిని ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా నిలబెట్టింది. మహిళల క్రికెట్‌లో భారత పేసర్ అరుంధతి రెడ్డి ఫిబ్రవరి నెలలో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా జరిగిన టీ20 సిరీస్‌లో అరుంధతి తన స్వింగ్ బౌలింగ్‌తో కంగారూ బ్యాటర్లను కట్టడి చేసింది. మూడు మ్యాచ్‌ల్లోనే ఏకంగా 8 వికెట్లు పడగొట్టి సిరీస్ విజయానికి కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా సిడ్నీలో జరిగిన మ్యాచ్‌లో కేవలం 22 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీసి కెరీర్ బెస్ట్ ప్రదర్శన ఇచ్చింది. కాన్బెర్రా, అడిలైడ్ మ్యాచ్‌ల్లో కూడా చెరో రెండు వికెట్లు తీసి తన సత్తా చాటింది. అందుకే ఐసీసీ ఆమెను ఫిబ్రవరి నెలకు గాను ఉత్తమ మహిళా క్రికెటర్‌గా ఎంపిక చేసింది. ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుల చరిత్రను చూస్తే టీమిండియా ఆటగాళ్లదే పైచేయిగా ఉంది. యువ సంచలనం శుభ్‌మన్ గిల్ ఇప్పటివరకు అత్యధికంగా నాలుగు సార్లు (జనవరి 2023, సెప్టెంబర్ 2023, ఫిబ్రవరి 2025, జూలై 2025) ఈ అవార్డును గెలుచుకుని రికార్డు సృష్టించాడు. జస్ప్రీత్ బుమ్రా, శ్రేయస్ అయ్యర్ కూడా రెండేసి సార్లు ఈ ఘనత సాధించారు. ఇక పాకిస్థాన్ నుంచి బాబర్ ఆజం మూడు సార్లు ఈ అవార్డు దక్కించుకోగా, ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్, లంక ప్లేయర్ కామిందు మెండిస్ రెండేసి సార్లు విజేతలుగా నిలిచారు. తాజాగా అరుంధతి రెడ్డి ఈ జాబితాలో చేరడం భారత మహిళల క్రికెట్‌కు శుభపరిణామం.



# హనుమాన్ చాలీసానే వింటాను

**ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య**



ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య క్రీడా వర్గాల్లో ఎప్పుడూ హాట్‌టాపిక్‌గా నిలుస్తుంటాడు. రీసెంట్‌గా అత్యంత ఖరీదైన ఫెరారీ 12 సిలింద్రి కారును కొనుగోలు చేశాడు. దీని ఖరీదు రూ. 8 కోట్లకు పైమాటే. ఈ లగ్జరీ కారులో పాండ్య రీసెంట్‌గా తన గర్ల్‌ఫ్రెండ్‌తో కలిసి చక్కర్లు కొట్టిన వీడియోలు వైరల్‌గా మారాయి. దీంతో అతడి లగ్జరీ లైఫ్ గురించి మరోసారి నెట్టింట చర్చ మొదలైంది. ఈ క్రమంలో హార్దిక్ తాజాగా చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం హార్దిక్ ఐపీఎల్ ప్రిపరేషన్స్‌లో బిజీగా ఉన్నాడు. తాజాగా జట్టు బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్‌తో ముంబయిలో ఓ ఈవెంట్‌లో పాల్గొన్నాడు. ఇందులో అతడు మాట్లాడుతూ, హనుమాన్ చాలీసా ఇచ్చినంత పాజిటివ్ ఎనర్జీ ఏ పాట కూడా ఇవ్వలేదని పేర్కొన్నాడు. తాను ఫెరారీ కారులో వెళ్తున్నప్పటికీ జర్నీ చేసేటప్పుడు 'హనుమాన్ చాలీసా'నే వింటానని తెలిపాడు. 'నాకు ఫెరారీ కారు ఉంది. అది ఎంత లగ్జరీ అయినప్పటికీ అందులో వెళ్తుంటే నేను హనుమాన్ చాలీసానే వింటాను. ఏ పాట కూడా హనుమాన్ చాలీసా ఇచ్చినంత పాజిటివ్ ఎనర్జీ ఇవ్వలేదు. దీనిని అందరూ అంగీకరించాల్సిందే!' అని హార్దిక్ చెప్పాడు.అయితే అత్యంత ఖరీదైన వాచీలు ధరించడం నుంచి లగ్జరీ కార్లలో తిరగడం దాకా హార్దిక్ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటాడు. ఇటీవల భారత్ టీ20 వరల్డ్‌కప్ నెగ్గిన సందర్భంలో మైదానంలో తన గర్ల్‌ఫ్రెండ్ మహీకా శర్మతో హార్దిక్ చేసుకున్న సంబరాలు కాంట్రవర్సీ అయ్యాయి. మరో 5 రోజుల్లో లీగ్ ప్రారంభం ఉండగా, ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ విషయంలో మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పాండ్య తనకు తానుగా కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలని అన్నాడు. అలాగే ఇటీవల భారత్‌కు వరల్డ్‌కప్ సాధించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు మేనేజ్‌మెంట్ జట్టు పగ్గాలు అప్పగించాలని తన యూట్యూబ్ ఛానల్‌లో విశ్లేషిస్తూ పేర్కొన్నాడు.

# న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన సౌతాఫ్రికా..

**• ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమం**



వెల్లింగ్టన్ వేదికగా జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో సౌతాఫ్రికా జట్టు 19 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై ఘనవిజయం సాధించింది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–2తో సమం చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఆఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 164 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ 18.5 ఓవర్లలో 145 పరుగులకే కుప్పకూలింది. సౌతాఫ్రికా బ్యాటర్ కానర్ ఎస్టర్‌హ్యూజెన్ 36 బంతుల్లో 57 పరుగులతో మెరుపు హాఫ్ సెంచరీ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కివీస్ ఓపెనర్ టిమ్ రాబిన్సన్ 32 పరుగులతో శుభారంభం ఇచ్చినప్పటికీ, మిడిల్ ఆర్డర్ విఫలం కావడంతో ఆతిథ్య జట్టుకు ఓటమి తప్పలేదు. ఈ విజయంతో సౌతాఫ్రికా ఆటగాళ్లలో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా స్పిన్నర్లు కేశవ్ మహారాజ్, ప్రినిలన్ సుబ్రాయన్ అద్భుతంగా బౌలింగ్ చేసి న్యూజిలాండ్ బ్యాటర్లను కట్టడి చేశారు. అరంగేట్రం చేసిన సుబ్రాయన్ 13 పరుగులకే 2 వికెట్లు తీసి కివీస్ పతనాన్ని శాసించాడు. అలాగే కెప్టెన్ కేశవ్ మహారాజ్ 22 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టి తన అనుభవాన్ని చాటుకున్నాడు.

# మే1న రిలీజ్ కానున్న గాయపడ్డ సింహం

టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'గాయపడ్డ సింహం మూవీ కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. డైరెక్టర్ పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరిస్తున్నాడు. రీసెంట్‌గా ఈ సినిమాకు సంబంధించి టీజర్, ట్రైలర్ కలయికతో 'ట్రైజర్'ను తాజాగా విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. ట్రైజర్ సైటైరికల్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో యాక్షన్ ఎలిమెంట్స్ తో కలయికతో ఫన్‌గా సాగుతూ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసు కునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుందని ట్రైజర్‌తో హింట్ ఇచ్చాడు. ఆ యువకుడు వీసా రిజెక్ట్ కావడంతో అతడు ఎదుర్కొనే నిరాశ, ఫ్రస్ట్రేషన్, ఆ తర్వాత తీసుకునే నిర్ణయాలు కథకు ప్రధానాంశాలుగా ఉంటాయని ట్రైజర్ హింట్ ఇచ్చేస్తుంది. మధ్య మధ్యలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లు, కేజీఎఫ్ స్పూఫ్ సన్నివేశాలు, అమెరికా వెళ్లకపోయినా హీరో ఇచ్చే బిల్డప్ డైలాగులు వినోదాన్ని పంచుతున్నాయి.

ప్రత్యేకంగా ట్రైజర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సూచించే విధంగా చూపించిన సన్నివేశాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అమెరికా వీసా నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత ఆవేదనను ప్రతిబింబించే ప్రయత్నం చేసినట్లు అనిపిస్తోంది. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుద తేదీపై మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ మూవీ మే 1న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రాంచరణ్ నటిస్తోన్న పెద్ది రిలీజైన మరుసటి రోజే అన్నమాట. దిల్ రాజు ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో పంపిణీ చేస్తున్నారు. ఈ మూవీలో విష్ణు ఓయ్, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సప్తస్వ మీడియా వర్క్స్, ఖక్షు స్టోరీస్, జీస్టూడియోస్ బ్యానర్లపై కళ్యాణ్ చక్రవర్తి మంథిన, భాను కిరణ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేశ్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.





# పవన్ డబుల్ ధమాకా..

## ఒకవైపు పొలిటికల్ థ్రిల్లర్.. మరోవైపు కమర్షియల్ ఎంటర్‌టైనర్!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంతో విజయాన్ని అందుకుని మళ్లీ ఫామ్‌లోకి వచ్చారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ మాస్ ఎంటర్‌టైనర్ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తుండటంతో పవన్ తన తదుపరి చిత్రాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఈ క్రమంలోనే ఆయన 33వ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో జోరుగా చక్కర్లు కొడుతోంది. విభిన్నమైన చిత్రాల దర్శకుడు దేవా కట్టాతో పవన్ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తోంది.'ప్రస్థానం', 'ఆటో నగర్ సూర్య', 'రిపబ్లిక్' వంటి సీరియస్, వాస్తవిక కథాంశాలతో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న దేవా కట్టా, ఈసారి పవన్ కోసం ఒక పవర్‌ఫుల్ పొలిటికల్ థ్రిల్లర్ కథను సిద్ధం చేసినట్లు సమాచారం. పవన్ కల్యాణ్ రాజకీయ సిద్ధాంతాలు, ఆయన ఆలోచనా విధానానికి అద్దం పట్టేలా ఈ సినిమా ఉండబోతుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇప్పటికే కథ లాక్ అవ్వగా, ప్రాథమిక చర్చలు కూడా పూర్తయ్యాయని అంటున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా సినిమాలు తీయడంలో దిట్ట అయిన దేవా కట్టా దర్శకత్వంలో పవన్ నటించనున్నారనే వార్త అభిమానుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది.


ఇదిలా ఉంటే... పవన్ కల్యాణ్ మరోవైపు స్టైలిష్ దర్శకుడు సురేందర్ రెడ్డితో ఓ భారీ ప్రాజెక్ట్‌కు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇదొక పూర్తిస్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా, భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుంది. ఈ సినిమా కూడా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

# రౌడీ జనార్ధన్ మూవీ కోసం విజయ్ కసరత్తు


టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. వీటిలో ఒకటి రాహుల్ సంకీర్త్యన్‌తో చేస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా. విజయ్ మరోవైపు దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ రూరల్ మాస్ డ్రామాకు కమిటవగా.. ఈ చిత్రానికి రౌడీ జనార్ధన అనే టైటిల్ కూడా ఖరారు చేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో గ్రాండ్ స్కేల్‌లో ఉండబోయే యాక్షన్ సీక్వెన్స్‌ను విజయ్ టీం డిజైన్ చేస్తుందట. ముంబై స్లమ్స్ ఏరియాలో రాబోయే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతుందట. ఇంటెన్స్, రియలిస్టిక్ యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఈ ఎపిసోడ్ ఉండనుందిని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విజయ్ దేవరకొండ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో రియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో విజయ్ పాత్ర పేరు జనార్ధన్ కాగా, ఆయన నాన్న పేరు కూడా జనార్ధనేనని ఇన్‌సైడ్ టాక్. విజయ్ దేవరకొండకు 'రౌడీ' అనే ట్యాగ్ ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు రౌడీ టైటిల్‌తో సినిమా వస్తుండడంతో ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ సినిమాతో విజయ్ తన విశ్వరూపం చూపించనున్నాడని కామెంట్ చేస్తున్నారు.




# బైకర్ ట్రైలర్‌కు ప్రభాస్ ప్రంశసలు




టాలీవుడ్ ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం బైకర్ ఇప్పటికే సినీ వర్గాల్లో సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. ఇండియాలోనే తొలి మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా తన కాన్సెప్ట్‌తో ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. తాజాగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలుస్తోంది.ఈ ట్రైలర్‌పై పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్పందించడం మరింత ఆసక్తిని రేకెత్తించింది. తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రభాస్ 'బైకర్ ట్రైలర్ వైబ్ అదిరిపోయింది' అంటూ ప్రశంసలు కురిపించాడు. ట్రైలర్ చాలా ఎంగేజింగ్‌గా ఉందని, సినిమా టీమ్‌కు తన శుభాకాంక్షలు తెలియజేశాడు. ముఖ్యంగా శర్వానంద్‌తో పాటు నిర్మాణ సంస్థకు కూడా విజయాన్ని కోరుకున్నాడు. ఈ ట్రైలర్‌లో హై-ఆక్టేన్ రేసింగ్ సీన్స్, ఎమోషనల్ ఎలిమెంట్స్, ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్ అన్నీ బ్యాలెన్స్‌డ్ చూపించడం విశేషం. శర్వానంద్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపిస్తూ, రేసర్ పాత్రలో తన ట్రాన్స్‌ఫర్మేషన్‌తో ఆకట్టుకుంటున్నాడు. మరోవైపు సీనియర్ నటుడు రాజశేఖర్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండటం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా మాళవిక నాయర్ నటిస్తుండగా, భారీ తారాగణం ఈ ప్రాజెక్ట్‌లో భాగమైంది. దర్శకుడు అభిలాష్ రెడ్డి ఈ చిత్రాన్ని స్టైలిష్ రేసింగ్ డ్రామాగా రూపొందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ మూవీ టెక్నికల్‌గా కూడా హై స్టాండర్డ్స్‌తో తెరకెక్కుతున్నట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. మోటోక్రాస్ రేసింగ్ వంటి కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు ఒక ఫ్రెష్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వనుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ట్రైలర్‌కు వస్తున్న స్పందనను బట్టి, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 3న గ్రాండ్‌గా విడుదల కానున్న 'బైకర్' మూవీ, శర్వానంద్ కెరీర్‌లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.



# నాపేరుతో ఎలాంటి వ్యాపారాలు లేవు

## ఎవరైనా మోసం చేయాలని చూసే ఫిర్యాదు చేయండి

### గాయని మంగ్లీ ప్రకటన విడుదల

ప్రఖ్యాత ఫోక్ సింగర్ మంగ్లీ పేరుతో మైక్రో ఫైనాన్స్ వ్యాపారం జరుగుతోందని వస్తున్న వార్తలపై ఆమె ఘాటుగా స్పందించారు. తనకు అలాంటి వ్యాపారాలతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సోషల్ మీడియా వేదికగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కొందరు వ్యక్తులు మంగ్లీ పేరును ఉపయోగిస్తూ మైక్రో ఫైనాన్స్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారనే వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, 'నా పేరుతో డబ్బులు సేకరిస్తున్నారని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యం. నాకు ఆ వ్యక్తులతో గానీ, వారి ÷నాన్స్ వ్యాపారాలతో గానీ ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మంగ్లీ తన ప్రకటనలో , తనను మరియు తన కుటుంబ సభ్యులను చాలా మంది ప్రొఫెషనల్ ఈవెంట్స్ కోసం సంప్రదిస్తుంటారని చెప్పారు. అయితే, ఆ ఈవెంట్స్‌కు సంబంధించిన ఆహ్వానాల వరకే తమకి పరిచయం ఉంటుందని, వారి వ్యక్తిగత వ్యాపారాల గురించి తాము ఎలాంటి బాధ్యత వహించబోమని స్పష్టం చేశారు. అలాగే, తన పేరును ఉపయోగించి మోసాలకు పాల్పడటం అన్యాయమని, ఇది తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



# రీ ఎంట్రీ ఇస్తున్న నటి రోజా

## 12 ఏళ్ల తరవాత తమిళ మూవీతో స్టార్ట్

తమిళ సినీ పరిశ్రమలో సీనియర్ నటీమణుల రీఎంట్రీ ట్రెండ్ కొనసాగుతోంది. ఇటీవల శోభన తిరిగి కోలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఇప్పుడు మరో ఫైర్‌బ్రారడ్ నటి, రాజకీయ నాయకురాలు ఆర్కే రోజా కూడా మళ్లీ తమిళ సినిమాల్లో బిజీ అవుతున్నారు. గత కొంతకాలంగా రాజకీయాల్లో చురుకుగా ఉన్న రోజా, ప్రస్తుతం సినిమాలపై మళ్లీ ఫోకస్ పెట్టారు. 12 ఏళ్ల విరామం తర్వాత ఆమె తమిళ ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇస్తుండటం విశేషం. ఇప్పటికే ఆమె నటించిన లెనిన్ పాండ్యన్ షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.ఇదే సమయంలో రోజా నటిస్తున్న మరో చిత్రం అన్బే డయానా కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. పారి ఎలవళగన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో రమ్య రంగనాథన్ హీరోయిన్‌గా కనిపించ నున్నారు. చెన్నైలోని పెరంబూర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో రోజా కీలక పాత్రలో, ముఖ్యంగా హీరో తల్లి పాత్రలో కనిపించబోతున్నారు. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన 'పెరంబూర్ గానా' సాంగ్ మంచి స్పందన అందుకుంటోంది. ముఖ్యంగా ఈ పాటలో రోజా చేసిన మాస్ స్టెప్పులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. చాలా గ్యాప్ తర్వాత కూడా తన ఎనర్జీ తగ్గలేదని మరోసారి నిరూపించారు. ఈ పాట వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.మిలియన్ డాలర్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ప్రమోషన్స్‌లో భాగంగా లిరికల్ వీడియోలు విడుదల చేస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు.ఇటీవల సీనియర్ నటి రాధిక నటించిన 'తాయి కిళవి' భారీ విజయాన్ని సాధించడంతో, ఇప్పుడు రోజా రీఎంట్రీ మూవీపై కూడా కోలీవుడ్‌లో మంచి బజ్ నెలకొంది. సుదీర్ఘ విరామం తర్వాత రోజా మళ్లీ తెరపై కనిపించబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ రీఎంట్రీతో కోలీవుడ్‌లో రోజా మరోసారి తన సత్తా చాటుతారా అన్నది చూడాలి.